# కుంజికుట్టన్



అవధానుల జగన్నాథరావు
మల్లంపల్లి గాంధీరామారావు

**రంగు రంగుల బల్బులు. పైన కాంతులు విరజిమ్ముతూ సెర్చ్‌లైట్. సర్కస్ టెంట్ దేదీప్యమానంగా వెలిగిపోతోంది.**

బిలబిలమంటూ పైకి వెళ్తున్న జనం. హడావుడిగా తోసుకుంటూ లోపలికి వస్తున్న జనం. ఆవరణ అంతా గందరగోళంగా ఉంది. ఫస్ట్ షో ఏడు గంటలకి. ప్రారంభం కావడానికి పది నిముషాలు మాత్రమే వ్యవధి ఉంది. పనివాళ్ళు ఎవరి పనులువాళ్ళు యంత్రాల్లా చేసుకుపోతున్నారు.

మెయిన్ ఎంట్రెన్స్ వద్ద మానేజర్ నాయర్- విశ్వనాధాన్ని చిరునవ్వుతో ఆహ్వానించి స్పెషల్ బాక్స్‌లో కూర్చోపెట్టి వెళ్ళిపోయాడు.

గడచిన పదిహేనేళ్ళలోనూ, ఆ ఊళ్ళో ఆ కంపెనీ సర్కస్ వచ్చినప్పుడల్లా విశ్వనాధం మానలేదు. ప్రత్యేకంగా పరిచయం ఉండటంవల్లా, పెద్ద పోలీసాఫీసర్ అవడంవల్లా .... విశ్వనాథానికి ఆ మర్యాదలు స్వయంగా చేశాడు మానేజర్.

*

భయంకరమైన వన్య మృగాల్ని పిల్లి పిల్లుల్లా చేసి ఆడించాడు రింగ్ మాస్టరు.

అందరు బఫూన్లలోనూ కలసిపోకుండా తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటున్నాడు కుంజి....తనప్రత్యేక చేష్టలతో. నిర్భీతిగా, భయంకరంగా తెరిచిన పులి నోట్లో తల పెట్టాడు కుంజి....గ్రాండ్ మాస్టర్ చెప్పిన వెంటనే.

విశ్వనాథం గుండె ఝల్లుమంది ఒక్కసారి.

కుంజి పులి నోట్లో నుంచి తల తీసిన వెంటనే....ఎరీనా అంతా చప్పట్లు మారుమోగాయి.

ఆ రోజెందుకో కుంజి రెట్టించిన ఉత్సాహంతో పెద్ద పెద్ద ఫీట్లన్నీ అవలీలగా చేసి పారేస్తున్నాడు.

నవ్వు తెప్పించాలని కొంచెం వెకిలిగా చేస్తున్నా, కుంజిలోని ధైర్యం, ఎక్యురసీ, టైమింగ్ ప్రజల్ని ఆశ్చర్యంలో ముంచి తేల్చసాగాయి.

క్షణం వృధా కాకుండా సర్కస్ నిర్విరామంగా సాగిపోతోంది.

* * *

ఆ రోజు సర్కస్ చూడ్డానికి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు చెప్పాడు సర్కస్ మానేజర్ వేలాయుధన్ నాయర్.

**1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!**

# మణిపూసలు

ఆనాటి భారతంలో ఒకడే దానకర్ణుడు
ఈనాటి భారతంలో ఎందరో వాగ్దానకర్ణులు!

* * *

ఆకుపచ్చ టోపీలు పెట్టుకున్న సైనికులు
నిటారుగా నిలిచిన తల వంచని వీరులు
తరతరాలనుంచీ ఏదో రహస్యాన్ని
భద్రంగా కావలి కాస్తున్న రక్షక భటులు
తారలను పలకరిస్తున్న తాటిచెట్లు.

* * *

మన సేవింగ్సు ఎకౌంటు పాస్ బుక్
ఒక టూత్ పేస్టు ట్యూబు
తీయటమే కాని వేయటం కుదరదు.

* * *

చలికాలంలో చాలీచాలని శాలువా
మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్
తలకు కప్పుకుంటే కాళ్ళకీ కాళ్ళ
కప్పుకుంటే తలకూ సరిపోదు

* * *

కళాకారులు అగరువొత్తులు
కాలి సుసియైపోతూ పరిసరాలలో
సువాసనలు వెదజల్లుతారు.

* * *

ఆలోచించని అధిక సంఖ్యాకులు
చరిత్రలో కలిసిపోతారు
ఆలోచించగల అల్పసంఖ్యాకులే
చరిత్రను మలుపు తిప్పుతారు
కెరటాలు లేచిపడుతూ వుంటాయి
దీపస్తంభాలు నిశ్చలంగా నిలుస్తాయి
ఎంతో దగ్గరగా వున్న మనుషుల మనసుల
నడుమ ఎంతో దూరం
మనుషులు ఎంత దూరంగా వున్నా మనసులు
చాలా దగ్గర
అప్పుడు దూరం భారం కాదు
సన్నిధి పెన్నిధి కాదు

* * *

కుబేరుల బొక్కసాలలో నక్కిన నల్లధనం
పలకని దేవుళ్ళ హుండీలలో
పలికే దైవాల నిలయాలలో
మల్లెపూల మాల కావాలని పరితపిస్తోంది

* * *

నీలగగన వీధుల్లో విహంగం కంటే వేగంగా
ఎగురుతున్నాడు
అపార సాగరాలలో జలచరాలను
ఓడిస్తున్నాడు
నేలమీద మానవుడుగా సంచరించలేక
పోతున్నాడు
సృష్టికి మణికిరీటమైన నరుడు

* * *

ఈ విశాల విశ్వంలో నేను ఒక
పరమాణువును అనుకుంటే కుంగిపోతాం
నేను అనే రెండు అక్షరాలలోనే బ్రహ్మాండ
మంతా ఒదిగిపోగలదని
తలుచుకుంటే పొంగిపోతాం
రవి బింబాన్ని తనలో నింపుకున్న హిమ
బిందువు మౌక్తికమై మెరిసిపోదా?

—అమరేంద్ర

ఆఖరిఐటమ్....అన్నిటికన్నా ఆకర్షణీయమైంది, ట్రెపీజ్ షో ఎనౌన్స్ చేశాడు ఎనౌన్సర్ మైక్‌లో గట్టిగా.

పాశ్చాత్య సంగీతం బిగ్గరగా వినిపించడం ప్రారంభమయింది.

బలమైన నైలాన్ తాళ్ళతో వల బిగించారు పనివాళ్ళు తొందర తొందరగా.

ఒక్కొక్క ఆర్టిస్టూ ఆడియన్స్‌కి, ఓ ప్రత్యేక తరహాలో నమస్కారంచేసి....పైకెకటిన బల్లలపై నిల్చొన్నారుహుందాగా.

బికినీ దుస్తుల్లో. జిగిబిగి మెరుపుల్లో అప్సరసల్ని మరపిస్తున్నారు ఆడ ఆర్టిస్టులు.

ప్రారంభానికి కొద్ది సెకండ్ల ముందు... వెన్నముద్దలాంటి తెల్లటి డ్రస్ వేసుకొని... వలపై కెక్కాడు కుంజి.

అసలే చిన్న శరీరం- బంతిలా చుట్టుకొని, వలపై వలయాకారంలో గిరికీలు కొట్టాడు కుంజి.

పెద్ద మల్లెపూల బంతి దొర్లుతున్నట్లు అనిపించింది....అందరికీ. బంతిలా దొర్లుతున్న....కుంజిని చూసి .... ఆనందాన్ని ఆపుకోలేక పిల్లలు కొట్టిన చప్పట్లు మిన్ను ముట్టాయి.

పెద్దల కన్నులు మెరిశాయి — తమ పిల్లల కన్నుల్లోని ఆనందాల్ని చూసి.

ఆ స్థితిలో కుంజిని చూసిన....విశ్వనాథానికి ఎందుకో కడుపులో దేవినట్లనిపించింది.

లేచి నెమ్మదిగా బయటికి నడిచాడు.

* * *

మర్నాడు ఉదయం టీ తీసుకునే సమయానికి తనకోసం సర్కస్ మానేజర్ వెయిట్ చేస్తున్నాడని తెలిసి, ఒక్కసారి ఆశ్చర్యం వేసింది విశ్వనాథానికి. వెంటనే కోపం కూడా వచ్చింది.... అతను అలా వచ్చినందుకు.

వేలాయుధన్ నాయర్ మొహంలో విన్నటి ఉత్సాహంపోయి విషాదం అలుముకుంది.

నాయర్ నిశ్శబ్దంగా ఓ కవర్ అందించాడు. ఎంతో పాతపడి. నిండా పోస్టల్ స్టాంపులతో కవరు అసహ్యంగా వుంది.

కవరులో ఓ పాత కాగితం కనబడింది విశ్వనాధానికి.

ప్రియమైన నాన్నకు,

మీ రాజు వ్రాయునది. బాల్యంలో నేనన్నీ సర్కస్ కంపెనీకి యిచ్చి..... ఓ రకంగా నాకు వ్యక్తిత్వాన్ని మీరిచ్చారు. సర్కస్ ఆర్టిస్టుగా మంచి పేరు తెచ్చుకున్నా....వేలకొద్దీ ప్రజల ఆదరాభిమానాలు అందుకున్నా, నాకు లభించనివి మీ ఆదరాభిమానాలు మాత్రమే.

నా వికృతరూపాన్ని అసహ్యంతో మీరు చేరనీయకపోయినా.... ఈ ఉత్తరానికైనా ప్రేమతో జాబు వ్రాస్తారని ఆశిస్తూ-

మీ నిర్భాగ్య సంతానం,
రాజు.

* * *

ఆ ఉత్తరాన్ని మడిచి కవర్లో పెట్టేలోగా మరో కవరు చేతి కందించాడు నాయర్.



ఓ క్షణం ఏం జరుగుతున్నదీ.... అర్థం కాలేదు విశ్వనాథానికి. కవరు చింపి లోపలి ఉత్తరం చదవడం మొదలుపెట్టాడు.

ప్రియమైన విశ్వనాథంగారికి,

నమస్తే. కత్తిమీద అనుక్షణం సాము చేసే మాలాంటి వారందరూ ఇలాంటి ఉత్తరాలు వ్రాసి ఉంచుకోడం మామూళ్లే. నా తదనంతరం, నా ఎకవుంట్‌లో జమ అయిన సొమ్ములో సగభాగం మీకు, మిగిలిన సగం నాతోటి బఫూన్ రాజన్‌కి చెందాలని వీలు వ్రాసి వుంచాను.

ఓ క్షణం ముందు మీరు చదివిన ఉత్తరం ఐదేళ్ళక్రితం నేను వ్రాసినదే. సంఘంలో మీ హోదా దాన్ని తిప్పికొట్టింది. కన్న తండ్రికే ఎందుకూ కాని.... నేనెవరికోసం బ్రతకాలి? నన్ను కన్న కొడుకులా సాకిన వేలాయుధన్ నా చావుతో ఎంతగానో క్రుంగిపోతాడని తెలిసినా, నాలా గమ్యం తెలియని జీవితం ఇలాగే ముగుస్తుంది. ఇకపై .... మీ హోదాకి ఏ విధంగా కూడా భంగం రానీయలేని, నా ఆత్మశాంతికోసం కనీసం రెండు కన్నీటి బొట్లు రాల్చండి-అదే నాకు పదివేలు.

ఇట్లు
మీకు ఏమీ కాని మీ
కుంజి కుట్టన్

* * *

చదవబోతున్న ఉత్తరంమీద పడిన కన్నీటి బొట్లు చూసి అంతవరకూ గంభీరంగా ఉన్న నాయర్ భోరుమన్నాడు.

"నిన్న ఆఖరాటలో...."ఫేట్స్ ఇన్ ది డార్క్ స్కై ట్రెపీజ్ షో"లో పట్టుతప్పి, నైలాన్ వలమీద నిలువుగా తలమీద పడి, అక్కడికక్కడే .... చచ్చిపోయాడు సార్ నా కుట్టన్........!" వేలాయుధన్ నాయర్ దుఃఖం ఆపుకోలేకపోతున్నాడు. తన నుంచి లేశ మాత్రం ప్రేమ లభించకపోయినా తన ప్రేమ కోసం కలవరించి కళ్ళు మూసిన రాజు.... తన ముందు నిల్చొని, "నాన్నా.... నన్ను చంపెయ్ నాన్నా!" అని చెపుతున్నట్లనిపించింది విశ్వనాథానికి.

శారీరకంగా ఎదుగుదల లేకపోయినా మానసికంగా మహోన్నత శిఖరాలనందుకున్న కుంజి కుట్టన్ మరుగుజ్జో, సంఘంలో అవమానాల పాలవుతాననే అనుమానంతో కన్న కొడుకుని సర్కస్ కంపెనీకి అప్పచెప్పి.... చేతులు పూర్తిగా దులుపుకొన్న విశ్వనాథం మరుగుజ్జో వేలాయుధన్‌కి అర్థం కాలేదు.


సులభముగా ఇంగ్లీషు మాట్లాడుటకు




బాలాజీస్ ఈసీ వే టు స్పీక్ ఇంగ్లీష్

బడిలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు, ఇంగ్లీషు చదివికూడా వ్యాకరణ సంశయము గలవారికి, వ్యాకరణ దోషములు లేకుండా సరళముగా ఇంగ్లీషు మాట్లాడుటకు, వ్రాయుటకు, నేర్పించుటకు ఉపకరించే పుస్తకం!

ఉద్యోగులు, వ్యాపారస్థులు, ఇంగ్లీషులో ఎక్కువ పరిజ్ఞానము లేనివారికి తెలుగుద్వారానే వ్యాకరణబద్ధంగా ఇంగ్లీషు నేర్చుకొనుటకు ఇది ఒక మంచి సాధనము!

ఈ పుస్తకం చదవడం ప్రారంభం చగానే మీతోబాటుగా ఒక ఉపాధ్యాయుడు తోడున్నట్లే భావించగలరు!

మీ ఊరిలోని అన్ని బుక్‌షాపుల లోను లభిస్తుంది. వెల: రూ. 19-50

వివరములకు:
బాలాజీ పబ్లికేషన్స్
103 పైక్రాఫ్ట్స్ రోడ్, మద్రాసు-600 014.

BALAJI PUBLICATIONS
103 PYCROFTS ROAD
MADRAS 600 014

devi arts

ఇంటర్ విద్యార్థులారా! టెస్టుపేపర్లు కొనకండి
ఉచితంగానే TEST PAPERS
For Only Guide Cost Now Available
namaste books Presents
Sai Made Easy Series
GUIDE AND TEST PAPERS (English Medium)
INTERMEDIATE 1983-84

| | | |
|---|---|---|
| PHYSICS | R.Chalapathi Rao's | 1st YEAR 14.00, 2nd YEAR 14.00 |
| CHEMISTRY | J. GOPALA KRISHNA MURTHY, Dr. K CHANDRAMOHANA RAO'S | 1st YEAR 10.00, 2nd 12.00 |
| BOTANY | Dr.T.S.Rama Rao's | 1st YEAR 14.00, 2nd YEAR 12.00 |
| ZOOLOGY | T.V.SIVA SASTRY'S | 1st YEAR 14.00, 2nd YEAR 14.00 |
| CIVICS | M.V.L.Narasimha Rao's | 1st YEAR 9.00, 2nd YEAR 11.00 |
| ECONOMICS | Dr.T.DIVAKARA RAO'S | 1st YEAR 10.00, 2nd YEAR 15.00 |

NO V.P.P. SYSTEM. SEND THE COST OF THE BOOKS LESS ONE RUPEE. THE BOOKS WILL BE SENT BY V.P.P. FOR BALANCE OF ONE RUPEE ONLY. FREE POSTAGE

నమస్తే బుక్స్
విజయవాడ-520002 * ఫోన్: 74645

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
1 TGA



ఆశాక్లినిక్
విజయటాకీస్ వద్ద
విజయవాడ-2

పుప్పిన్రవ్యాధులు, సుఖవ్యాధులు, గుహ్యరోగములు, నరముల బలహీనత, నపుంసకత్వములకు నూతనముగా కనుగొనబడిన ఉత్తమ ఆయుర్వేద చికిత్స కలదు.

Dr. BH. M. V. S. RAO (Govt Regd)

ప్రతినెల నెల్లూరు ట్రంక్‌రోడ్‌లోని అజంతాలాడ్జి లో 3,4,5,6 తేదీలలో స్వయంగా సంప్రదించండి.
పోస్టుద్వారా కూడా చికిత్స కలదు.

FOUNDER LATE Dr. BH. HANUMANTHA RAO.